18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 6 నవంబర్ 2024
పేజీలు : 10

# పారదర్శకమైన పాలన కోసమే...
# సమగ్ర సర్వే

- విలేకరుల సమావేశంలో కలెక్టర్ నారాయణరెడ్డి
- ప్రజలంతా భాగస్వాములు కావాలి
- ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇందుకు సహకరించాలి
- అపోహలకు తావు లేకుండా సర్వే ఎన్యూమరేటర్‌కు వివరాలు ఇవ్వండి
- ప్రజలకు పిలుపునిచ్చిన కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 05) : పరిపాలన పరింత పారదర్శకంగా నిర్వహించాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కోరారు. ఈ అంశంపై మంగళవారం నాడు కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన కలెక్టర్ అన్ని స్థాయిలకు చెందిన ప్రజప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్య క్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. నేటి నుంచి ప్రారంభం కానున్న సర్వే ఈనెల 30వ తేదీ వరకు కొనసాగనుందని, ఏ ఒక్కరూ... అనవసరమైన అపోహలను నమ్మవద్దని ఆయన తెలిపారు. సర్వే నిర్వహించేందుకు వచ్చిన ఎన్యూ మినేటర్లకు తమ కుటుంబంలోని స్థితిగ`తులకు సంబంధించిన అన్ని వివరాలను సక్రమంగా ఇచ్చి వారికి సహకరించాలని తెలిపారు. సామాజికి, ఆర్థిక, విద్యా, రాజకీయ, వంటి సమగ్ర సర్వేకు రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతి నిథులు, అందరూ సహకరించాలని, ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేకు సంబం ధించిన సమా చార సేకరణలో గ్రామస్థాయిలోని వార్డు నుండి మొదలు కోని కేటాయించిన బ్లాక్ స్థాయి వరకు ప్రతి కుటుంబంలోని వివ రాలను సక్రమంగా సేకరించాలని ఆయన కోరారు. మిగతా 2లో

# కుటుంబ సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌లతో జూమ్ మీటింగ్ ద్వార మాట్లాడుతూ... సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని, సామాజిక, ఆర్థిక,విద్య, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లు మున్సిపల్, గ్రామస్థాయిలో వార్డు నుండి మొదలుకొని కేటాయించిన బ్లాక్ స్థాయి వరకు పూర్తిస్థాయిలో సమాచార సేకరణ, నమోదును అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. సర్వే నిర్వహణలో ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అలాగే సర్వే నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అదికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే రేపటి నుండి మొదలవుతుందని, అధికారులు సర్వే కోసం ఎమ్యూనేటర్లు, హౌస్ లిస్టింగ్ ,మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి,అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ప్రతి తహసీల్దార్, ఎం.పి.డి.ఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, జాగ్రతగా సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.మండలం వారీగా ఎంత మంది జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్‌లు, మున్సిపల్ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారి గా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమీషనర్‌లు, ఏంపిడిఓ లను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా ఖరీఫ్ దాన్యం సేకరణ జరగాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఈ సంవత్సరం కొత్తగా సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు. జిల్లా లో సుమారు ఒక లక్షా ఐదు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని, 126 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లైట్స్, ఫాన్స్ అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్‌డిఎ శ్రీనివాస్, సిపిఓ అశోక్, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎం.పి.డి.ఓలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మున్సిపాలిటీని
# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం



## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (నవంబర్ 05 ) :ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీ గా తీర్చి దిద్దుతామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ 8వ వార్డు లో టీజీ ఐఐసీ నుండి మంజురైనా 2 కోట్ల 20 లక్షల రూపాయల నిధులతో రోడ్డు శంకుస్థాపన పనులను మిగతా 2లో

# జల్‌పల్లిలో పేదల కోసం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి

- పహాడీ షరీఫ్ దర్గా సమీపంలో 5ఎకరాలలో ఆసుపత్రి
- వైద్య అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి
- గత కేసిఆర్ ప్రభుత్వ హయాంలో 10 కోట్ల 70 లక్షలు నిధులు మంజూరు
- నెల రోజులలో ఆసుపత్రి పనులు ప్రారంభానికి శ్రీకారం
- రాజకీయం చేయకుండా పేదల వైద్యం కోసం నిర్మించబోతున్న ఆసుపత్రికి ప్రతి ఒక్కరూ సహకరించాలి-ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 05):పేదల కోసం జల్ పల్లిలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించబోతున్నామని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నెల రోజులలో పనులు ప్రారంభం కానున్నాయని ఆమె అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం వైద్య అధికారులు, మున్సిపల్ అధికారులు, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జల్ పల్లి, శ్రీశైలం హైవే, పహాడి షరీఫ్ దర్గా సమీపంలో 30 పడకల



ఆసుపత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు 5 ఎకరాల భూమినీ ఆస్పత్రి నిర్మాణానికి ఇవ్వవలసిందిగా వర్క్ బోర్డ్ చైర్మన్ కు లెటర్ అందించమని, వారు కూడా సానుకూల స్పందించారని అన్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. మిగతా 2లో

# జల్‌పల్లిలో పేదల కోసం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి



**మొదటిపేజీ తరువాయి...** గతంలో కేసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు పేదల వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. దాంట్లో భాగంగా జల్ పల్లి మున్సిపాలిటీలో 70నుంచి 80 వేల వరకు జనాభా ఉంటుందని, ఇక్కడ ఆసుపత్రి లేదు కాబట్టి, ఆసుపత్రి నిర్మించాలని ప్రజలు కోరారు అన్నారు. ప్రజల కోరిక మేరకు గతంలో మాజీ మంత్రి హరీష్ రావు వైద్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు జల్ పల్లి కి రావడంతో జల్ పల్లిలో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయించాలని అభ్యర్థించగా, 2023 అక్టోబర్ లో జల్ పల్లిలో 30 పడకల ఆసుపత్రిని 10 కోట్ల 70 లక్షల నిధులతో మంజూరు చేయడం జరిగిందన్నారు.ఆ సమయంలో ఎన్నికలు రావడంతో ఆసుపత్రి నిర్మాణం ఎన్నికల తర్వాత నిర్మించే ఆలోచనతో వదిలేయడం జరిగిందన్నారు.ఆస్పత్రి నిర్మాణానికి గల టెండర్ పూర్తి కావడంతో, వీలైనంత తొందరగా ఆస్పత్రి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం సహకరించినందుకు అభినందనలు తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత 5సంవత్సరాలలో ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలో వైద్యానికి సంబంధించి నిధులు మంజూరు చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు మంజూరైన మెడికల్ కాలేజ్ ని మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో 400 పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో 10 బస్తీ దవాఖానాలను, 4 అర్బన్ హెల్త్ సెంటర్లను ఇదివరకే ఏర్పాటు చేశామన్నారు. పేదల వైద్యం కోసం ఆసుపత్రి నిర్మాణం కోసం కృషి చేస్తున్నందుకు రాజకీయం చేయకుండా ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు. నెల రోజులలో ఆసుపత్రి పనులు ప్రారంభించాలని వైద్య అధికారులకు, మున్సిపల్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డి ఈ రవీందర్, ఏఈ దామోదర్ రెడ్డి, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా అహ్మద్ సాది, మున్సిపల్ ఏఈ ఇస్రాత్ ఆయేషా,మున్సిపల్ బిఆర్ఎస్ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి,కౌన్సిలర్లు షేక్ ఫమీద ఆఫ్జల్, పల్లపు శంకర్, మున్సిపల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్, మున్సిపల్ బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్,బిఆర్ఎస్ నాయకులు సయీద్ పటేల్, సూర్రెడ్డి సత్తిరెడ్డి, సూర్ రెడ్డి గోపాల్ రెడ్డి, గుండు నర్సింగ్, నాగేష్ ముదిరాజ్, మన్నన్ భాయ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మరో మారు ఉద్యమకారులు మోసపోవద్దు : అడ్‌హక్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 05): గత ప్రభుత్వంలో మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యమారులు ఎవరూ మోసపోవద్దని, పాలకులు కూడా ఉద్యమకారులను మోసగించవద్దని ఉద్యమకారుల సంక్షేమ సంఘం అడ్‌హక్ కమిటీ చైర్మన్ పి.వెంకట్ రాంరెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని రెడ్డి సేవా సమితి భవనంలో ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లాటి సురేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులంతా పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ గతంలో ఉద్యమాకారులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ఉద్యమకారులకు సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించాలని కోరారు. ఉద్యమకారులకు అన్యాయం జరగకుండా ప్రణాళిక ప్రకారం రాజకీయాలకు అతీతంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో అన్ని వర్గాల వారితో చర్చించి మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కమిటీల ఏర్పాటు తర్వాత ఉద్యమకారుల సమస్యలు, వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్సీ కోదండ రాంరెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి చర్చిస్తామని అన్నారు. అనంతరం పినపాక ప్రభాకర్ సభలో




ఉద్యమకారులకు సంబంధించిన ఆరు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఉద్యమకారులకు అందరికీ గుర్తింపు కార్డులతో పాటు వారి కుటుంబాలకు పదిలక్షల ఆరోగ్య బీమా, రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ ఏర్పాటు, పెన్షన్ సౌకర్యం, కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు వంటి తీర్మాణాలను చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు రాంబల్ నాయక్, రాజ్యలక్ష్మీ, మంగులాల్ నాయక్, ఎమ్మె సత్తయ్య, భూపాల చారి, రాజావరప్రసాద్, నక్కల వెంకటేష్, ఆదిత్య రెడ్డి, కొడిచెర్ల నర్సింహ్మా రెడ్డి, దిలీప్ కుమార్, జాంగారి రవి, నర్సింహ్మా, బాలు నాయక్, ప్రసాద్, శరత్‌కృష్ణ, మహేందర్,మల్లేష్, జేఏసీ నాయకులు పాండు రంగారెడ్డి అర్జున్ కుమార్, గంగారెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి జిల్లేడ్ బాబురావు, పాండు రంగారెడ్డి, సిరాజోద్దిన్, సురేష్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి అజ్ఞాత శక్తులు పనిచేస్తున్నాయి
## టిపిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్



శంషాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 05) : శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీలో హనుమాన్ దేవాలయం లో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ టి పి సి సి ఎస్సీ సెల్ విభాగం ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ ఇలా అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబ్బాస్ పాలు చేయడానికి ఎన్నో దుష్టశక్తులు అజ్ఞాత శక్తులు ఇలాంటి ఘటనలకు ప్రత్యక్షంగా పరోక్షంగా దిగుతున్నాయని ఆయన అన్నారు. భారతదేశం ఒక లౌకిక దేశం ఇక్కడ అన్ని వర్గాలకు సమానమైన హక్కులు సమానమైన అధికారాలు ఉంటాయి చట్టం దృష్టిలో అందరూ సమానులే సమాజంలో ప్రశాంతి నిరీ కీర్తించడానికి ఎన్నో దుష్టశక్తులు పనిచేస్తుంటాయి అందులో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుంటారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి చర్యనులో ఎప్పుడు ఖండిస్తుంది ఇలాంటి వాటికి ఎవరు బాధ్యులైన వారిని పట్టుకుని చట్టరీత్యా కఠిన శిక్షలు విధిస్తుందని ఆయన అన్నారు. ఎవరైనా చట్టం ముందు అందరూ సమానులు ఇలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిషేక్ రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 5): సోమవారం రాత్రి మండల పరిధిలోని డి.ఎస్.ఆర్ గార్డెన్ వద్ద కారు ఆటోను ఢీకొన్న ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన నంది వనపర్తి కూలీలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మర్రెడ్డి అభిషేక్ రెడ్డి మాల్ లో గల పీపుల్స్ ఆసుపత్రిలో మంగళవారం పరామర్శించారు. పత్తి తీయడానికి కూలీ పనికి వేరే గ్రామానికి వెళ్లి, ఆటోలో తిరిగి నంది వనపర్తి వస్తుండగా, యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఎస్ఆర్ గార్డెన్ వద్ద వెనుక నుంచి వచ్చిన కారు, ఆటోను ఢీకొనడంతో ఆటో బోల్తా పడి కూలీలు తీవ్ర గాయాల పాలయ్యారు, స్థానికులు ఆసుపత్రికి తరలించారు.మూలి బుచ్చమ్మ అనే మహిళ ఆసుపత్రికి తరలిస్తుండగానే మరణించింది. విషయాన్ని స్థానికులచే తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి బాధితులను పరామర్శించారు. బాధితులను ధైర్యంగా ఉండమని, కుటుంబ సభ్యులు వారికి మనోధైర్యాన్నియాలని చెప్పారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడమని సూచించారు. చనిపోయిన మూలి బుచ్చమ్మ కుటుంబానికి అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని భరోసా ఇస్తూ ఓదార్చారు. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, యాచారం మాజీ ఉపాధ్యక్షులు గజ్జి రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూడేళ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపత్, నంది వనపర్తి మాజీ ఉపసర్పంచ్ భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాధితులను మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తో కలిసి పరామర్శించారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మున్సిపాలిటీని
# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి ,టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీకి అధిక మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఎప్పటికప్పుడు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కోశికె ఐలయ్య, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, బొక్క రవీందర్కో రెడ్డి, –ఆప్షన్ మెంబర్ పోరెడ్డి నర్సింహా రెడ్డి, నాయకులు ఈ.సీ శేఖర్ గౌడ్ ,బాస్కర చారి,సామ బీం రెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి, గోదాస్ భద్రయ్య, ఓర్సు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన పాలన కోసమే...
# సమగ్ర సర్వే

**మొదటిపేజీ తరువాయి...** ఎన్యూమినేటర్లు జాగ్రత్తగా వ్యవహరించాలి ప్రజలు ఇచ్చే తమ కుటుంబ సమాచారం నమోదు చేసుకోనే ఎన్యూమినేటర్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి వివరాలు సేకరించాలని.., ఇచ్చిన ఫార్మట్ లో నమోదు చేయాలని, సర్వే నిర్వహణలో ఏదైన సందేహాలు తలెత్తినట్లు అయితే వెంటనే పరిష్కరించుకొనే దశలో ముందుకెళ్ళాలని అన్నారు.

నేటి నుండి మొదలుకొని మూడు రోజుల పాటు ఎన్యూమినేటర్లకు కేటాయించిన ఆయా బ్లాకులలో ఉన్న ఇండ్ల వివరాల జాబితాను సేకరిస్తారని, తదుపరి 15 రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్ళి ఇచ్చిన ఫార్మట్ ప్రకారంగా కుటుంబంలోని వారి వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సర్వే నిర్వహించిన ప్రతి ఇంటికి స్టిక్టర్‌ను అతికించడం జరుగుతుందని ఆయన తెలపారు. జీహెచ్ఎంసీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలు మినహా మిగతా రంగారెడ్డి జిల్లాపరిధిలో 5344 మంది ఎన్యూమినేటర్లను ఈ సర్వేకోసం నియమించడం జరిగిందన్నారు. ప్రతి 10 మంది ఎన్యూమినేటర్లకు ఒక సూపర్వైజర్ (మండల స్థాయి అధికారి)ను నియమించామని, వీరందరినీ పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారిని (జిల్లా స్థాయి అధికారి) నియమించడంతో పాటు... జిల్లా స్థాయిలో సర్వే మానిటరింగ్ కోసం కోర్ కమిటీని ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా యంత్రాంగం గుర్తించిన దాని ప్రకారం దాదాపుగా 6 లక్షల 57 వేల కుటుంబాలున్నట్లు నిర్ధారణ అయ్యిందని, ఈ మొత్తం కుటుంబాలలో ఎన్యూమినేటర్లందరూ సర్వే చేయబోతున్నారన్నారు. ఒక ఎన్యూమినేటర్‌కు సగటున 175 కుటుంబాలను సర్వే చేసే బాధ్యత అప్పగించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సర్వేలో కుటుంబానికి సంబంధించిన విషయాలే ఉన్నందున, ప్రజలు ఎలాంటి అపోహలకు తావులేకుండా ప్రభుత్వం చేసే సర్వేలో పాల్గొనాలని అన్నారు. దీని ద్వారా కుటుంబ స్థితి గతలు, వారికి ప్రభుత్వం నుండి అందుతున్న పథకాల వివరాలను ఈ సర్వేలో సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఛీఫ్ ప్లానింగ్ అధికారి (సీపీవో) సౌమ్య, జిల్లా పౌర సంభంధాల అధికారి పి.సి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో సర్వేను ప్రారంభించనున్న మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేడు జిల్లా పరిధిలోని శంకర్‌పల్లిలో సమగ్ర ఇంటింటి సర్వేను లాంఛనంగా ప్రారంభించనున్నారు.

## 31వ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 05): పలు కాలనీల్లో యూ డి జి, సిసి రోడ్ నిర్మాణ పనులను స్థానికులతో కలిసి కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్లో గ్రీన్ రిచ్ కాలనీ లో సిసి రోడ్ల నిర్మాణ పనులను, డ్రైనేజ్ పనులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది, డి ఈ నరసింహారాజు, ఏఈ ,శ్యాంసుందర్ రెడ్డి, సురేష్, అనిల్, కాలనీవాసులు తదితరులుపాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యల పరిష్కారం కోరుతూ తపస్ నిరసన

● మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ధర్మాగ్రహ దీక్ష
● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతంకు వినతిపత్రం అందజేత



జిల్లా కలెక్టర్ గౌతంకు వినతిపత్రం అందజేస్తున్న తపస్ ఉపాధ్యాయ సంఘం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 05): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్మాగ్రహ దీక్ష చేపట్టారు. తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నవంబర్ మాసంలో నెల రోజుల పాటు పెండింగ్ డీఏలు, పీఆర్సీ, మరియు పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ ఉద్యమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా అక్టోబర్ 22న పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన తెలిపారు. అక్టోబర్ 28న మండల తహసీల్దార్లకు మెమోరాండం అందజేయగా, మంగళవారం రోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతూ కలెక్టర్ గౌతంకు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్ మాట్లాడుతూ... ఎన్నో ఆశలతో ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పటికీ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం పొందలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తయినా కూడా పెండింగ్ ఐదు డీఏలలో కేవలం ఒక్క డీఏని మాత్రమే మంజూరు చేయడం కంటి తుడుపుగా ఉందని, మిగతా డీఏలను వెంటనే ప్రకటించి పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.తపస్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ కూడా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ కి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రమాదేవి, సురేందర్, గోపాల్, రమేష్ రాథోడ్, వెంకటేష్, సంగమేశ్, శ్రీనివాస్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




జిల్లా కలెక్టరేట్ ముందు ధర్మాగ్రహ దీక్ష చేపట్టిన తపస్

# ప్రభుత్వ కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్ విద్యా అర్జెడి జయప్రదా బాయి



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం.

పెద్దెముల్, మేజర్ న్యూస్ (నవంబర్ 05): ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దేముల్‌ను ఇంటర్ విద్యా అర్జెడి జయప్రదా బాయి ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదులలో విద్యార్థుల యొక్క ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతే లక్ష్యంగా ఉపన్యాసకులు పనిచేయాలని అన్నారు. విద్యార్థుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనంతరం కళాశాల రికార్డులను పరిశీలించారు. ఉత్తమ ఫలితాలు సాదించాలి ఇంటర్ విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ జయప్రదా బాయి జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... కళాశాల ల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రిన్సిపాళ్ళు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధి కృషి చేయాలన్నారు.విద్యార్థుల ప్రగతిని ప్రతి నెలా సమీక్షించాలన్నారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్, ప్రిన్సిపాళ్ళు ఆర్ జె డి జయప్రదా బాయిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాళ్ళు నర్సింహా రెడ్డి, కుమార స్వామి, సురేశ్వర స్వామి, రూపా లక్ష్మి, వెంకటేశ్వర్ రావు, స్వర్ణ లత సీనియర్ అసిస్టెంట్ వినోద్, జూనియర్ అసిస్టెంట్ సలీమా బేగం, రికా ర్డు అసిస్టెంట్ ఇందిరమ్మ, ఆఫీస్ సబార్డినేట్ వెంకటయ్య పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి




దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 05): మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కొడంగల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి. రూ. 2320. సాధారణ రకానికి రూ. 2300లకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్న రకానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ధాన్యాన్ని నాణ్యతతో ఆరబెట్టి మండల వ్యవసాయ అధికారులతో టోకెన్ తీసుకొని కొనుగోలు కేంద్రానికి వడ్లు తీసుకొని రావాలన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను. సద్వినియోగం చేసుకొని అధిక ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో కాడ ఆఫిసార్ వెంకట్ రెడ్డి మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప పిఎసిఎస్ చైర్మన్ శేరి వెంకటరెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ లు నర్సింలు కలిగిరి ఆశప్ప మాజీ సర్పంచ్ శర ణయ్య. ఏ. మల్లేశం ప్రమోద్ రావు జంగం వీరన్న తహసిల్దార్ గాయత్రి డీఎస్ఓ హరిబాబు పి ఏసీఎస్ సీఈఓ అనంతయ్య ఏవో లావణ్య ఏఈఓ వైష్ణవి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటప్ప కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాదారం ప్రశాంత్ దౌల్తాబాద్ కాంగ్రెస్ యూత్ నాయకులు ఓలిగిరి మహిపాల్. మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ సోల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు చెప్పులు మ్యాట్ల పంపిణీ



విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): గ్రీన్ సౌత్ ఫౌండేషన్ సౌజన్య సంస్థ ఆధ్వర్యంలో అంకిత స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థులకు తన వంతు సహాయంగా బ్యాగులు చెప్పులు మ్యాట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జనుగుర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగప్ప ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు బ్యాగులు చెప్పులు మ్యాట్లు పంపిణీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామ్ లింగారెడ్డి, ఉత్తమ్ చంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్ అలీ, అంకిత ఫౌండేషన్ తాండూర్ ఇన్చార్జి నరసింహులు, హైస్కూల్ ఉపాధ్యాయులు రవీందర్, నారాయణ గౌడ్, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయురాలు జయశ్రీ, స్వప్న కుమారి, భాగ్యశ్రీ, భాను ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు మెథడిస్ట్ జాతరలో సమన్వయంతో పని చేయాలి



సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వస్తున్న గ్రామస్తులు

ధారూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 05): అధికారులు మెథడిస్ట్ జాతరలో సమన్వయంతో పని చేయాలని జిల్లా మైనార్టీ శాఖ అధికారి హనుమంతరావు అధికారులకు తెలిపారు. మండల పరిధిలోని స్టేషన్ దారుర్ దోర్నాల్ మధ్యలో గల మెథడిస్ట్ జాతర ఈనెల 12వ తేదీ నుండి ప్రారంభం కానున్న సమయంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. జాతర కమిటీ జాతరను నిర్వహించి జాతర ముగిసిన తర్వాత జాతర పరిస్థితుల ప్రాంతాలన్నీ అపరిశుభ్రతంగా మారుతున్నాయని దోర్నాల స్టేషన్ ధరూర్ గ్రామస్తులు అధికారుల దృష్టి తీసుకు వచ్చారు. దీంతో అధికారుల స్పందించి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీలకు కొంత ఆదాయం సమకూరేలా టాక్స్ వసూలు చేసుకునే వెసులుబాటును కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మల్లేశం,తహసిల్దార్ సాజిదా బేగం,ఎంపీడీవో నరసింహులు,ఎంపీవో షఫీ ఉల్లా ఖాన్,వివిధ శాఖల అధికారులు మత అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి

● వికారాబాద్ మున్సిపల్
చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ అనే నినాదంతో ప్రధానమంత్రి పిలుపు మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు మహావీర్ హాస్పిటల్ రోడ్డులో గల మున్సిపల్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రకృతి ని కాపాడడంతో పాటు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. అనంతరం అనంతగిరిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కౌన్సిలర్లు చందర్ నాయక్, మోముల స్వాతి రాజ్ కుమార్, కమిషనర్ జాకిర్ అహ్మద్, నాయకులు హసిబ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజన అధికారి ఐజయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ బీసీ కమిషన్ పర్యటన వాయిదా...

● తాజా వివరాల కోసం వేచి చూడవలసిందే...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( నవంబర్ 05): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నవంబర్ 7, 2024న జరగాల్సిన తెలంగాణ బీసీ కమిషన్ పర్యటన వాయిదా పడింది. ఈ పర్యటనలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లపై ప్రజల నుండి అభ్యర్థనలు, సూచనలు స్వీకరించాల్సి ఉంది. తదుపరి పర్యటన తేదీలు త్వరలో ప్రకటించబడతాయని,జిల్లాలోని ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాలు, ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ కుల నాయకులు ఈ విషయాన్ని గమనించగలరని ఒక ప్రకటన లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఆర్.ఇందిర పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు చిట్టచివరి వ్యక్తి వరకు అందేలా కృషి చేస్తాం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 5):కేంద్ర ప్రభుత్వ పథకాలు చిట్టచివరి వ్యక్తికి అందేలా కృషి చేస్తామని దిశా జిల్లా సభ్యులు అంబోజీ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ జిల్లా స్థాయి డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ ( దిశా కమిటీ ) రంగారెడ్డి జిల్లా సభ్యులుగా తుక్కుగూడ మున్సిపాలిటి రావిరాలలకు చెందిన అంబాజీ శ్రీనివాస్ యాదవ్ నియమితులు అయ్యారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల

## దిశా జిల్లా కమిటీ సభ్యులుగా అంబోజీ శ్రీనివాస్ యాదవ్

హేమలత రాజు గౌడ్‌తో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు దిశా కమిటీ చైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంబోజి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి పెద్ద బాధ్యతను ఇచ్చినందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు చిట్టచివరి వ్యక్తి వరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డిని,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములుయాదవ్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ గౌడ్, రాజామోని రాజు ముదిరాజ్, బోధ యాదగిరి రెడ్డి, బాకీ విలాస్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు తలారి శ్రీనివాస్, నార్ల కంటి బాలరాజ్, శ్రీశైలం యాదవ్, బుర్ర కొండల్ గౌడ్, లాలం కొండల్ యాదవ్, బిజెపి, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన, ఇంటింటి సర్వేను సమర్ధవంతంగా నిర్వర్తించాలి

★ఉదయం 10గంటలకు ఆమనగల్లు రైతువేదిక వద్ద ఎన్యుమరేటర్లకు సర్వే సామాగ్రి అందజేత

★ప్రజలంతా ఇండ్ల వద్దనే ఉండి సర్వే చేపట్టే ఎన్యుమరేటర్లకు సహకరించాలి : ఎంపిడిఓ కుసుమమాధూరి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 05): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన, ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సర్వే కొరకు కేటాయించబడ్డ ఎన్యుమరేటర్లు సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి కోరారు. ఉదయం 10గంటలకు ఆమనగల్లు రైతువేదిక వద్ద నిర్వహించే కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారిణి ఆదిలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై సర్వే చేపట్టే ఉద్యోగులు, ఎన్యుమరేటర్లకు సలహాలు, సూచనలిస్తారని ఆమె వివరించారు. ఈ మేరకు కులగణన, ఇంటింటి సర్వేకు సంబంధించిన వివరాలను మంగళవారం ఎంపిడిఓ కుసుమమాధూరి వివరిస్తూ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ఐకెపి విఓఏలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు సర్వే డ్యూటీలకు నియమించబడ్డ ఉద్యోగులు బుధవారం ఉదయం 10 గంటలకు ఆమనగల్లు రైతు వేదికలో జరగబోయే కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ సర్వే నిర్వహించే సమయంలో ఎన్యుమరేటర్లకు అందుబాటులోఉండి సహకరించాలని కోరారు. అదేవిధంగా సర్వేకు కేటాయించబడ్డ ఎస్‌జిటిలు మాత్రం ఉదయం స్కూల్ డ్యూటి చూసుకుని, మధ్యాహ్నం సర్వేకు హాజరవుతారని ఎంపిడిఓ చెప్పారు. గ్రామంలో ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఎనీమ రేటర్లకు ఎంపిడిఓ కుసు మమాధూరి సూచించారు. సర్వే కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, తాహసీల్ధార్, సిబ్బంది పాల్గొనడం జరుగు తుందని, సర్వే మొదటిరోజున 30% కి తగ్గకుండా సర్వే నిర్వహించాలని ఎంపిడిఓ పేర్కొన్నారు.



## ఇంటింటి గణన నిమిత్తం వచ్చే ఎన్యుమరేటర్లును ప్రజలు సహకరించండి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 05): మీర్పేట్ పట్టణ పరిధిలోని సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణ షెడ్యూల్డ్ కులాల,షెడ్యూల్డ్ తెగలు వెనుకబడిన తరగతులు వారి కోసం ఇంటింటికీ గణన నిమిత్తం వచ్చే ఎన్యూమరేటర్లు ను ప్రజలు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ ఆర్. జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కొరకై సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి రాజకీయ మరియు కుల గణన సంబంధించ సమగ్ర కుటుంబ సర్వే నగరపాలక సంస్థ మీర్పేట్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లు కొరకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల ఆరో తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగే సమగ్ర కుటుంబ సర్వే ను దిగ్విజయం చేయాలని కోరారు. ప్రతి కుటుంబ యజమాని లేక వారి తరపున కుటుంబ అవగాహన గల వ్యక్తులు కుటుంబ వివరములు సమాచారం తెలియజేయలన్నారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి యజమానుల పేర్లు ఇంటి నెంబర్లు గుర్తించినట్లుగా స్టిక్కర్ అతికించాలినీ కార్పొరేషన్ కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తాం : బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 05) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పటిష్టంగా ప్రణాళికబద్ధంగా నిర్వహించనున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సర్వేను చేపట్టనన్న నేపథ్యంలో కార్పోరేషన్‌లోని 22 డివిజన్లలో అంచనా హౌస్ హోల్డ్ సంఖ్య 42,107 ఉంటుందని తెలిపారు. మొత్తం ఎన్యుమరేషన్ బ్లాక్‌ల సంఖ్య 293, మొత్తం ఎన్యుమరేటర్ల సంఖ్య 293, సూపర్ వైజర్ల సంఖ్య 29 ఉంటుందని తెలిపారు. 30 మందిని నియమించామన్నారు. మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని గత నెల 30 వతేదీన, రెండవ విడత శిక్షన నవంబర్ 4 వ తేదీన, నవంబర్ 6 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు ఎన్యుమరేషన్ బ్లాక్‌లో ఇండ్లను గుర్తించి డోర్ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం, ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేయడం చేస్తామన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ సర్వే నిర్వహిస్తామన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఎన్యుమరేషన్ ప్రక్రియ నిర్వహిస్తామని వెల్లడించారు.

# నవగ్రహ విగ్రహాల ధ్వంసానికి పాల్పడ్డ ముష్కరులను కఠినంగా శిక్షించాలి

★హిందూ దేవాలయాలను టార్గెట్‌చేస్తే సహించేది లేదు : బిజెపి జిల్లా ఉపాధక్షులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): శంషాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఎయిర్‌పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాల ధ్వంసానికి పాల్పడ్డ ముష్కరమూకలను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ డిమాండ్ చేశారు. రోజురోజుకు హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసాలు పెరుగుతున్నాయని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండ పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈమేరకు మంగళవారం కాసుల వెంకటేష్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారత్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నికులాలు, మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తుండగా కొన్ని అసాంఘీకశక్తులు మతఘర్షణలను ప్రేరేపించేలా హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడడం సహించరానిదన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో విగ్రహాల ధ్వంసానికి పాల్పడ్డవారిని గుర్తించి కఠిన ఛర్యలు చేపట్టాలని కాసుల వెంకటేష్ పోలీసుశాఖను కోరారు.

# ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే విరాళం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 05): ఫరూఖ్‌నగర్‌లోని వీరాంజనేయ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తొమ్మిది లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. మంగళవారం ఆలయంలో మూల విరాట్ విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమ గల పురాతన ఆంజనేయస్వామి దేవాలయ పునఃనిర్మాణంలో తాను భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆంజనేయస్వామి దయవల్ల నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఈనెల 18న గణపతి పూజతో ప్రారంభమై 19న నవగ్రహ, వాస్తు హోమాలు, 20న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యేకు దేవాలయ కమిటీ సభ్యులు వివరించారు.

# మైసిగండి ఆలయ హుండీకి రూ. 8,94,822ల ఆదాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 05):కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ, శివాలయ, రామాలయంలో మంగళవారం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్ టి. శేఖర్ హాజరై హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గడిచిన 60 రోజులకు గాను అమ్మవారి అలయ హుండీకి భక్తుల నుండి 8లక్షల 94వేల 822 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి భాస్కర్, అరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాధారం యాదగిరిగౌడ్,ఆలయ అర్చక ఉద్యోగులు బి. చంద్రయ్య, క్రిష్ణ, రాములు, శ్రీనివాస్, ఆనంద్, సంతోష్ కుమార్, శర్మ, శ్రీనివాసులు, విజయ్, మహేష్ గౌడ్, శ్రవణ్ కుమార్ , పత్యానాయక్, వెంకటేష్, రవీందర్, చారి, హర్షవర్ధన్, గోపాల్, హనుమంతు, కెనరా బ్యాంకు సిబ్బంది లక్ష్మి నారాయణ, పొలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కమిషనర్‌కి వినతి..



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 05)ః మనికొండ మున్సిపల్ లోని బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు గుట్టమీద నరేందర్, గోరుకంటి విఠల్, మల్లేష్, ప్రకాశ్ ఆద్వర్యంలో నాయకులు నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సమస్యలపై మణికొండ మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్‌లోని రోడ్లు గుంతలు, సమస్యలతో కూడిన విద్యుత్ సరఫరా, మంచినీరు, డ్రైనేజి సమస్యలతో ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారని అన్నారు. అంబేద్కర్ పేరుమీద పుప్పాల గూడ వార్డు ఆఫీసు స్థలంలో 2019లో 45లక్షల బడ్జెట్‌తో శిలాఫలకం వేయడం అందరికి తెలిసిందే. అంతే కాకుండా పుప్పాలగూడ బస్తీదావకానా ఎప్పుడు చూసిన మూసే ఉంటుందని సంబంధిత అధికారులకు తెలిపామని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, వర్కింగ్ ప్రసిడెంట కుంబగళ్ల ధన్‌రాజ్, కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్, పార్టీ సినియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మన్‌రావు, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాద్‌రెడ్డి, శ్రీబాబు, సంతోష్, రమేష్, అశోక్, సుమన్, మహేందర్, యాలల కిరణ్, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, దిలిప్, షేక్ ఆరిఫ్, భాను చందర్, సయ్యద్‌రఫిక్, కె. ప్రవీణ్, ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- 317 జివో భాదితుల సమస్యల పరిష్కారం చూపాలి
- కొత్తగడి అంజి రెడ్డి, జిల్లా అధ్యక్షులు, తపస్



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న తమస్ బృందం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం, వికారాబాద్ వద్ద ధర్మాగ్రహ దీక్ష మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు కొత్తగడి అంజిరెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలైన పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు, పెండింగ్ బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని, పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, 317 జి. ఓ బాధిత ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో నవంబర్ 23న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ధర్మాగ్రహ దీక్షలో జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కోశాధికారి కరణం లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ... ఎలక్షన్ మ్యానిఫెస్టో లో పేర్కొన్న విధంగా ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను, పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేస్తుందని ఈ కుబేర్ లో పేరుకుపోయిన అన్ని రకాల పెండింగ్ బిల్లులన్నింటికీ పరిష్కారం చూపుతుందని ఇప్పటివరకు వేచి చూసినా కూడా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయకపోవడంతో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దశలవారీగా నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడవ దశలో ధర్మాగ్రహ దీక్ష జిల్లా కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బహదూర్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేనిపక్షంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొనడం జరిగింది. వీరి దీక్షకి మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవ్ రెడ్డి, జిల్లా ధార్మిక విభాగం ఇంచార్జ్ కొప్పుల రాజశేఖర్, ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ లు మద్దతుగా నిలిచి ప్రభుత్వం వెంటనే న్యాయఅయినా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చూపాలి ప్రభుత్వని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రాములు, జాక వెంకటేశం, కమాల్ రెడ్డి, ఆనందం, బుచ్చిలింగం, జిల్లా ఉపాధ్యక్షులు బాకారం మల్లయ్య, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశం, సంగమేశ్వర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రమాదేవి, శ్రీలత, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. దీక్ష అనంతరము జిల్లా కలెక్టర్ కార్యలయం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.

# గృహప్రవేశాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



ఇటీవల జరిగిన కార్యకర్త గృహప్రవేశానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కోటపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 05): మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బోయిని మహేందర్, కరీంపూర్ గ్రామానికి చెందిన సాధత్‌లు గత వారం రోజుల క్రితం జరిగిన గృహప్రవేశాలకు మంగళవారం వికారాబాద్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్‌తో కలిసి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

**ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

కోటపల్లి మండలంలోని బార్వాదు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి గారి భార్య నరసమ్మ, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం అల్లుడు, సఫాయి కార్మికుడు బందెయ్య, కొత్తపల్లి గ్రామానికి చెందిన నాయకులు వెంకటయ్య లు ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకున్న వికారాబాద్ మాజీ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు ఆనందు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కోటపల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ మల్లన్న, మండల జనరల్ సెక్రటరీ నర్సిములు, యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మైనారిటీ ప్రెసిడెంట్ హాజీ మస్తాన్, గ్రామ యూత్ అధ్యక్షులు మహబూబ్ పటేల్, కరీం, రషీద్, అప్పు సిద్ధిక్, కావలి రాజు హుస్సేన్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# విద్యుదాఘాతంతో బాలుడికి తీవ్ర గాయాలు



విద్యుత్‌షాక్‌కు గురైన బాలుడు మహేశ్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 5): విద్యుత్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన కొడంగల్ మండలంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ గ్రామానికి చెందిన బుడగజంగాల బసప్ప ఇంటి పక్కనే సెల్ టవర్ ఉంది. టవర్‌కు విద్యుత్ సరఫరా కోసం పక్కనే 11కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. అయితే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయలేదు. సోమవారం ఇంటి ముందు ఆడుకుంటున్న మహేశ్ (12) (మూగబాలుడు) ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర గాయాలైన మహేశ్‌ను కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ



పెద్దనందిగామలో గ్రామస్థులతో మాట్లాడుతున్న పోలీసులు

ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని బాలుడి తండ్రి బసప్ప ఆరోపించాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తన కుమారుడు విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలపాలయ్యాడని వాపోయాడు. ఈ సంఘటనకు కారణమైన విద్యుత్ శాఖ, సెల్ టవర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. బాలుడి తండ్రి బసప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 05): కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు సూర్య, అరుణ, లక్ష్మణ్ లకు గ్రామస్తులు వీడ్కోలు పలుకుతూ నూతనంగా పాఠశాలలో చేరిన ఉపాధ్యాయులు బస్వరాజ్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, ఎస్ఎంసి చైర్మన్ చంద్రమ్మ, మాజీ చైర్మన్ నల్లమల్ల కృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ పాపమ్మ తనయుడు కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నల్లమల మొగులయ్య, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణ, ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ రాములు, స్కూల్ అసిస్టెంట్ నర్సింలు, సిఆర్పి కృష్ణయ్య, అంగన్వాడి టీచర్ కవిత, ఆయ మణెమ్మ, శివలీల తదితరులు పాల్గొన్నారు.



నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి




దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 05): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి11 నెలలు గడుస్తున్న మాజీ సర్పంచులు ఎంపీటీ సీల పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదు కావున వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచులు ఎంపీటీసీలు బిల్లులు లేక ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే బిల్లులు విడుదల చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ కు మెమో రండం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మాజీ వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శిరీష రమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు, మాజీ సర్పంచ్ అశోక్, నారాయణ రెడ్డి ,గోవింద్ బుడ్డప్ప, నరసింహా రెడ్డి, రామ్ రెడ్డి, సోమయ్య, వెంకటేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూర్ కాపు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



గ్రామ కమిటీని ఎన్నుకుంటున్న మున్నూర్ కాపు సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 5): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో మున్నూర్‌కాపు సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ మున్నూర్ కాపు సంఘం నాయకులు బాకారం చంద్రశేఖర్, అరిగే అనంతప్రసాద్, బాకారం మల్లయ్యల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జీ.నర్సింహారెడ్డి, సలహాదారులు గా జీ.శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షుడిగా పి.మాసప్ప, ఉపాధ్యక్షుడిగా బాల్‌రాజ్, సహ ఉపాధ్యక్షుడిగా జీ.రాములు, ప్రధాన కార్యదర్శిగా శంకరప్ప, సహాయ కార్యదర్శిగా జీ.సురేశ్, ప్రచార కార్యదర్శిగా కే.శ్రీనివాస్, కోషాధికారిగా బి.జనార్ధ న్, కార్యవర్గ సభ్యులు గా రఘువర్ధన్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూర్ కాపు సంఘం నాయకులు సి.శ్యామ్, బిచ్చప్ప, బి.నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో గ్రూఫ్.. 3 పరీక్షలకు 11కేంద్రాలు ఏర్పాటు

- పోలీస్ స్టేషన్‌లో స్ట్రాంగ్ రూమ్ నుపరిశీలించిన అధికారులు



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 05):
ఈ నెల 17. 18.తేదీల్లో జరిగే గ్రూఫ్ 3పరీక్షలకు తాండూరులో 11పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించి మంగళవారం నాడు తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తాండూరు డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డితో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు ఈ నెలలో జరిగే గ్రూఫ్ 3పరీక్ష ప్రశ్న పత్రాలను భద్ర పరిచేందుకు పోలీస్ స్టేషన్‌లో స్ట్రాంగ్ రూమ్‌ను ఏర్పాటు చేశారు పోలీస్ శాఖకు చెందిన అధికారులతో సబ్ కలెక్టర్ వివిధ విషయలపై చర్చించారు. ఈ కార్యక్రమ ంలో డిఎస్‌పిబాల కృష్ణ రెడ్డితో పాటు సీఐ సంతోష్ కుమార్‌లు ఉన్నారు.

# సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలి



-ప్రభుత్వ పథకాలతో సర్వేకు సంబంధం లేదు
-చేవెళ్ల మండలంలో 172మంది ఉద్యోగులతో సర్వే
-ఎంపీడీవో హిమబిందు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 5) ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలని ఎంపీడీవో హిమబిందు అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎంపీడీవో చాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈనెల 6నుంచి 30వ తేది వరకు సమగ్ర సర్వే చేపట్టనున్నట్లు, 6వ తేది నుంచి 8వ తేది వరకు మండలంలోని ప్రతి ఇంటికి స్టిక్కర్ల అంటించి లిస్టు తయారు చేయడం జరుగుతుందన్నారు. లిస్ట్ పూర్తి చేసిన తర్వాత 9వ తేది నుంచి సర్వే చేపడుతామన్నారు. మండలంలో 146 బ్లాక్‌లు ఉన్నాయన్నారు. 150ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్ నియమించడం జరుగుతందన్నారు. 9వ తేది నుంచి 18తేది వరకు సర్వే పూర్తి చేస్తామని, 9రోజుల పాటు డేటా ఎంట్రీ జరుగుతుందన్నారు. చేవెళ్ల మండలంలో సమగ్ర సర్వేలో 155 మంది ఎన్యూమరేటర్, 17మంది సూపర్‌వైజర్లు మొత్తం 172మంది ఉద్యోగులచే సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈసర్వేలో ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, వివోలు సర్వే పాల్గొంటారని, 75 ప్రశ్నలతో సర్వే ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంటికి 30నుంచి 40నిమిషాల సమయం పడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధం లేకుండా ఈ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. జనాభాను లెక్కించడం కోసమే ఈ సర్వే ఉంటుందని, ప్రజలందరూ సర్వేకు సహకరించి అన్ని ప్రశ్నలకు సమాధానం తెలపలన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లిలో ప్రభుత్వం అధికారికంగా సర్వేను ప్రారంభిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారి రవీందర్ ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ కుల గణన ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

★నేటి నుండి ప్రారంభమయ్యే కులగణన విజయవంతానికి ప్రజలంతా సహకరించాలి : గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్‌గుప్త



కొత్తూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 05): తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను గుర్తించి అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలన్న ధృఢసంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కొత్తూర్ మండలం గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ సీనియర్‌నేత ఉప్పల దయానంద్‌గుప్త అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కులగణన కార్యక్రమం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం దయానంద్ గుప్త మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన పదినెలల కాలంలోనే అన్నివర్గాల అభ్యున్నతికి పకడ్బందీగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రారంభిస్తున్న కుల గణన కార్యక్రమానికి ప్రజలంతా సహకరించి విజయవంతం చేయాలని దయానంద్ గుప్త కోరారు.

## హిందూ దేవాలయాలపై దాడులు హేయం

– బీజేపీ నాయకుడు, కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 05) : శంషాబాద్ ఎయిర్‌పోర్టు కాలనీలో మంగళవారం హనుమాన్ దేవాలయంలో నవగ్రహాల విగ్రహాల ధ్వంసం చేయడాన్ని బీజేపీ నాయకుడు, కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగడం బాధకరమన్నారు. దేవాలయాలపై దాడులు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం క ళ్లు మూసుకొని వ్యవహరించడం బాధకరమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోజురోజుకు హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా వారికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరమన్నారు. ఇతర వర్గాల ప్రార్థనా మందిరాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించే అధికార పార్టీ నాయకులు హిందూ దేవాలయాలపై దాడులు జరిగితే మాత్రం ఎందుకు మౌనం వహిస్తారని ప్రశ్నించారు. హిందూవుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరించే వారిపై ప్రభుత్వ కఠినంగా వ్యవహరించాలని, లేకపోతే రానున్న రోజుల్లో ఇదే పరిపాటిగా మారిపోతుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాలపై దాడులు చేస్తున్న వారి పట్ల ఉదాసీనతను వీడి, వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయించిన అంబేద్కర్ యువజన సంఘం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 05): మండలంలోని బాచుపల్లి నుండి నేదునూరుకు వెళ్లే దారికి అంబేద్కర్ యువజన సంఘం మరమత్తులు చేయించారు. గుంతలమయంగా మారిన రోడ్డులో పాఠశాల, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు, వాహన దారులకు ఇబ్బందిగా ఉందని గ్రహించిన బాచుపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో మంగళవారం మట్టి పోయించి మరమత్తులు చేయించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యుగంధర్‌రెడ్డి,బాలగౌని రమేష్ గౌడ్, అర్థం కృష్ణ, కుమ్మరి అంజయ్య, సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కృష్ణ, మద్దెల శ్రీశైలం, వెంకటేష్, ఉపాధ్యక్షుడు నర్సింహ, ప్రధానకార్యదర్శి విజయ్, సభ్యులు రాజశేఖర్,కత్తుల శ్రీశైలం, వలిగే కృష్ణ, యాలాల రాఘవేందర్ పాల్గొన్నారు.

## కల్లు చంద్రారెడ్డికి టిపిసిసి కార్యదర్శి, కాంగ్రెస్ నేతల నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): మాడ్గుల గ్రామపంచాయతి తాజా మాజీ వార్డుసభ్యులైన పెద్ద మాడ్గులకు చెందిన ముత్యపురెడ్డి తండ్రి కల్లు చంద్రారెడ్డి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందారు. ఈమేరకు మంగళవారం పెద్ద మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కోదండ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హాజరై చంద్రారెడ్డి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం : కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబర్ 5): తెలంగాణలో ప్రజాప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పుకొని అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలను నిర్లక్ష్యం చేస్తుందని రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ విమర్శించారు. మంగళవారం పత్రికా ప్రకటనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 6 గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ అని చెప్పి రైతులను మోసం చేసిందే కాక మద్దతు ధర ఇచ్చి కనీసం ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. రైతుల కష్టాలను గాలికి వదిలేసి రైతుబంధు ఇవ్వక, రుణమాఫీ చేయక ధాన్యం కొనుగోలు చేయక రైతులను మోసం చేసిందన్నారు. రైతులు ఈ ప్రభుత్వానికి ధాన్యం అమ్మితే డబ్బులు ఇస్తాదో ఇవ్వదో అన్న భయంతోనే దళారులకు అమ్ముతున్నారని ఇప్పటికైనా రైతులకు భరోసా ఇచ్చి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని లేకపోతే తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిలుపునిచ్చారు. అన్నదాతలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమును స్థానిక సంస్థల్లో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

## ఇనాం భూమి దళితులకు వచ్చే వరకు పోరాటం

★సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య



కందకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 01): దళితులకు చెందిన ఇనాం భూమి రైతులకు చెందే వరకు పోరాటం కొనసాగుతుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య అన్నారు. మండలంలోని నేదునూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 154లో 1-35 గుంటల ఇనాం భూమి ఎలాంటి ఫైల్ నంబర్ లేకుండా మునగాల వెంకట్ రెడ్డి పేరును అధికారుల తప్పిదంతో రికార్డులలో ఎక్కించారని గ్రామానికి చెందిన పేద దళితరైతులు గత 9 రోజులుగా పోరాటం చేస్తున్నారు. పోరాటంలో భాగంగా మంగళవారం నేదునూరు గ్రామ శాఖ కార్యదర్శి మిద్దె యాదయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్న పోరాటానికి యాదయ్య సంఘీభావం తెలుపుతూ.. గత 40 సంవత్సరాలు ఇనాం భూమి పట్టా కాలంలో వచ్చి ఎలాంటి ఫైల్ నెంబర్ లేకుండా ఇతరుల పేరులోకి మార్చడం అధికారులు తప్పిదంతోనే జరిగిందని ఆరోపించారు.ఆనాటి మాజీ సర్పంచ్ మునగాల లింగారెడ్డి ప్రోద్భలంతోనే రికార్డులు మారియని అన్నారు. దళితులు హైద్రాబాద్‌కు ఎట్టిలు మోస్తే ఇచ్చిన ఇనాం భూమి తెలిపారు. వందల ఎకరాలు ఉన్న లింగారెడ్డి తన ఇష్టాను సారంగా రికార్డులు మార్పిడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 200 మంది దళితులు పంచుకుంటే 60 గజాలు వచ్చే పరిస్థితి లేదన్నారు. నేదునూరు ఇనాం భూమి ఇవ్వకుంటే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న పోరాటానికి సిద్దమని హెచ్చరించారు.దళితులు చేస్తున్న పోరాటం తెలుసుకుని రెవెన్యూ ఇనిస్పెక్టర్ శ్రీకాంత్ పంచానామకు వచ్చారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బి.శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బుట్టి బాల్‌రాజ్, వంగూరు యాదయ్య, రాములు, జంగయ్య, బొౌ్ర సురేష్, రంగని జంగయ్య,చెన్నయ్య, రాజయ్య, మహిళలు పాల్గొన్నారు.

## కెజిబివికి రూ. 18వేల విలువైన సౌండ్ సిస్టమ్ బాక్సుల అందజేత

★స్పెషలాఫీసర్‌కు సౌండ్ సిస్టమ్ బాక్సులు అందజేసిన ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కార్యవర్గసభ్యులు లాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 05): మాడ్గుల మండలం పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండకు చెందిన లంబాడహక్కుల పోరాటసమితి రంగారెడ్డి జిల్లా కార్యవర్గసభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత జఠావత్ లాలునాయక్ కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి 18వేల రూపాయల విలువగల సోని సౌండ్ సిస్టమ్ బాక్కులు అందజేశారు. ఈ మేరకు మంగళవారం కెజిబివి ప్రత్యేకాధికారిణి అనితకు పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలతో కలిసి ఆయన సౌండ్ సిస్టమ్ బాక్కులు అందజేసినట్లు చెప్పారు. ఈసందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ విద్యార్థినీలు చదువుతో పాటు మానసికోల్లాసానికి దోహదం చేసే ఆటా, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ పెంచుకోవడానికి సొంత నిధులతో సౌండ్ సిస్టమ్ బాక్కులు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారని లాలునాయక్ వివరించారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్ న్యూస్ ( నవంబర్ 05): మాదకద్రవ్యాల విని యోగం వల్లకలిగే అనర్థాలపై విద్యార్థులకు సీఐ సీతారాం అవగాహన కల్పించారు. మంగళవారం పులిమామిడి ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా 9,10 తరగతుల విద్యార్థులకు మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై ,100 డైల్ అంశాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్.ఐ సైదులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవో 111కి విరుద్ధంగా జోరుగా నిర్మాణాలు



శంషాబాద్, మేజర్ న్యూస్ ( నవంబర్ 05) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఇష్టానుసారంగా నిర్మాణాలు. తమన్నెవ్వరు అడిగేవారు లేనట్లు సెల్లార్ తవ్వ మరీ నిర్మాణాలు చేపడుతున్నారు. చుట్టు పెద్ద పెద్ద ఇల్లు ఉన్నా కూడా మధ్యలో సెల్లర్ గుంతలు తవ్వి మరీ నిర్మాణాలు చెపడుతున్నారు. అధికారుల దృష్టికి వెళ్ళినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇక్కడ 111 జీవో అమలులో ఉంది. ఏలాంటి నిర్మాణాలు చేసినా నిబంధనలు ఉల్లఘించినట్లే. కానీ ఎవరైన అధికారుల దృష్టికి తీసుకెళ్తే అది అధికార పార్టీ నాయకుల బందువులది అంటూ చేతులు దులిపేసుకుంటున్నారు. అధికార పార్టీ నాయకుల బందులైతే నిబంధనలు వర్తించవా? అంటూ స్తానికులు ప్రశ్నిస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ ట్రైడెంట్ హస్పటల్ వెనకాల చుట్టు ఇళ్ళ మధ్యలో పెద్ద సెల్లార్ తీసి నిర్మాణం మొదలు పెట్టారు. అయితే నిర్మాణం జరుగుతున్న సమాచారం మున్సిపాలిటీ ఆదికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో అది అధికార పార్టీకి చెందిన నాయకుడి బందువులది అని సభాదానం ఇచ్చినట్లు సమాచారం. అయితే అదికార పార్టీ నాయకుడి బందువులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉండవా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సామాన్యుడు చిన్నపాటి ఇల్లు నిర్మాణం చేస్తే నిబంధనలు అడ్డువస్తాయి మరి సెల్లార్ లు తవ్వి నాలుగు,ఐదు అపై అంతస్తులు వేస్తే నిబంధనలు అడ్డు రావా? అని స్థానికులు అదికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అనుకుని ఉన్న వెంచర్ తోపాటు ఆర్బీనగర్, మధురానగర్, సామా ఎన్ క్లావ్, రాళ్ళగుడా,రాయల్ విల్లాస్, ఇలా వందల సంఖ్యల్లో నిర్మాణాలు నిబంధనలు ఉల్లంఘించి చెపట్టడం వెనుక ఆంతర్యం ఏమిటి అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పూర్తిగా జీవో నెంబర్ 111లో ఉంది. ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు మరి ఎందుకు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడంలేదు. చర్యలు తీసుకోకపోవడం వెనకాల అంతర్యం ఏమిటి అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. రాళ్ళగుడా వెళ్ళే దారిలో స్థానిక కౌన్సలర్ సెల్లార్ తవ్వి ఏకంగా ఆరు అంతస్తులు వేసిన అడిగే నాథుడే లేడు. అడిగితే కనీసం ఉండడానికి ఇల్లు కూడా కట్టొద్దా? అంటూ సమాదానాలు వస్తున్నాయి. ఉండటానికి ఆరు అంతస్తులు కడితే 111 జివో ను ఉల్లంఘించడం కాదా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆదికారా పార్టీ పేరుతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 111 జీవోను ఉల్లంఘించి వందల సంఖ్యల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ ఆదికారులు స్పందించి జీవో 111 ను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడాని అపాలని కోరుతున్నారు.

# 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



రేషన్ బియ్యంతో పట్టుబడ్డ డిసిఎమ్

కొందుర్గు, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : కొందుర్గు మండల పరిధిలోని చిన్నిఎల్కిచర్ల గ్రామా శివారులో 50 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ శ్రీధర్‌రెడ్డి ఉదయం 11గంటల సమయంలో చిన్నఎల్కిచర్ల గ్రామం నుండి శ్రీరంగాపూర్ వెళ్లున్న డిసిఎమ్ (ఎపి 23డబ్ల్యూ2369) ను పోలీసులు పట్టుకున్నారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణి చేస్తున్న రేషన్ బియ్యాన్ని వ్యాపారస్తులు సురేందర్ గ్రామీణ ప్రాంత ప్రజలను మోసం చేసి తక్కువ దరకు విక్రయించి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తూ జరుపుతున్నట్లు తెలిపారు.

# ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈవి నర్సింహా రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న డైరెక్టర్ నర్సింహా రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 05) : పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈవి నర్సింహా రెడ్డి, ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ రమేష్‌లు మంగళవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రమాణాలు అడిగి తెలుసుకున్నా రు. ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, మధ్యాహ్నం భోజనం, పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. డిసెంబర్ 4న 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలు, ఎన్‌ఏఎస్ మోడల్ టెస్ట్ ఫలితాలపై సమీక్షించారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థు ల విద్యా బోధనల పట్ల ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్, ఉపాధ్యాయులను అభినందించారు. 10వ తరగతి విద్యార్థుల ఏఐ పట్ల విద్యార్థులకు అవగాహన పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, ఏఎంఓ రవీందర్ రాజు, మండల విద్యాధికారి వి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని కమీషనర్‌కు వినతి

అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (నవంబర్-05) : అబ్దుల్లాపూర్మెట్ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే నగర్ లో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు సరైన విధంగా లేక అవస్థలు పడాల్సి వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం మాజీ కౌన్సిలర్ మల్లెపాక మల్లేష్ ఆధ్వర్యంలో పలువురు కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కాలనీ లోని రోడ్డు నెంబర్ 1 లో దాదాపు 100 మీటర్ల రోడ్డు ఫార్మేషన్, డ్రైనేజ్ లైన్లు, త్రాగునీటి మంచినీటి పైపులైను అలాగే రోడ్డు కూడా శిథిలావస్తలో ఉన్నదని తెలిపారు. ఆర్.కె.నగర్ లోని పలు రోడ్లల్లో గత 3 నెలల నుండి కాంట్రాక్టర్ సి.సి. రోడ్డు కోసం త్రవ్వించిన కంకర, మట్టి రోడ్లపై పోసివాటిని అలాగే వదిలేసారన్నారు. దీని వలన రాళ్లు బయటకి తేలి వాహనాలకు, కాలనీ వాసులు రాకపోకలు సాగించుటకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. . చిన్నిపిల్లలు కూడా ఈ రోడ్డు మీద పడి గాయాలపాలవుతున్నారని పేర్కొన్నారు.రోడ్డు నెంబర్ 1లో వీధి దీపాలు లేక, రోడ్డు లేక ఇబ్బందుల పాలవుతున్నారని, వర్షం పడినప్పుడు ఫారెస్ట్ నుండి ఆ వర్షపు నీరు అంతా ఇండ్లలోకి చేరుతుందన్నారు. అంతే కాకుండా ఫారెస్ట్ ఏరియా అయినందున విషపూరితమైన పాములు, క్రూర జంతువులు ప్రజలు ఉంటున్న ఇండ్లలోకి వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, అనసూయ, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంచితనాన్ని చేతగానితనంగా భావిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

## బిజెపి నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి



శంషాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 05) : రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ ఎయిర్పోర్ట్ కాలనీలో ఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహాల ధ్వంసం చేయటాన్ని ఖండిస్తూ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మా మంచితనాన్ని చేతగానితనంగా భావిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇకనైనా ఆపుకోండి డివిజన్ పరిధిలోని పులిగుట్ట అమ్మవారి అదేవిధంగా శంషాబాద్ లోని నవగ్రహ విగ్రహ ధ్వంసం ఈ యొక్క దిక్కుమాలిన కాంగ్రెస్ గవర్నమెంట్ని చూస్తున్నామని ఇంకా ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని మేమేంటో చూపిస్తామని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం బిజెపి స్టేట్ ప్రెసిడెంట్కి చేరిందని మా యొక్క సహనాన్ని పరీక్షించవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ఒక ఆయుధం లాగా పనిచేసే యోధుడు అవుతాడని తెలియజేశారు. ఇక సహించేది ఏది లేదని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది నా ధర్మం నా యొక్క బాధ్యత అని తెలియజేయడం జరిగింది ఎంతటి వారైనా ఇక సహించేది లేదని ఎంత దూరమైనా వెళ్తామని శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మార్నింగ్ వాక్‌లో ప్రతాప్ సింగారంలో సమస్యలను పరిశీలించిన మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



మార్నింగ్ వాక్‌లో చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 05) : పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారం గ్రామంలో మంగళవారం మార్నింగ్ వాక్‌లో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డితో కలసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధాన చౌరస్తాలో జంక్షన్ అభివృద్ధికి స్థల పరిశీలన చేశారు. అనంతరం తేజశ్రీ కాలనీలో డోజర్‌తో రోడ్డుకు ఇరువైపుల పిచ్చిమొక్కలను తొలిగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అబేదా భేగం, నాయకులు బద్దం కుమార్, ప్రభాకర్ గౌడ్, నత్తి కృష్ణ, జోగు మల్లేష్, దశరథ, శ్రీనివాస్, చందు, గణేష్, రమణా రెడ్డి, మహిపాల్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో ఆఫీస్ మీటింగ్‌లో పాల్గొన్న అబ్దుల్ భారీ

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 05):కందుకూరు ఆర్డీవో ఆఫీస్ లో మంగళవారం అన్ని పార్టీలకు సంబంధించి జరిగిన రాజకీయ చర్చలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రటరీ మొహమ్మద్ అబ్దుల్ బారి.

# పత్తి రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు

- వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధ్వర్యంలో పోస్టర్ విడుదల
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 05)ః జిల్లాలో పత్తి రైతులకు కనీస మద్దతు దర కల్పించేందుకు రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు జిల్లా యంత్రాగం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళ వారం కల్లెక్ట్రేట్ కాన్ఫరెన్సు హాలు నందు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మార్కెటింగ్ శాఖ ద్వారా వాట్సన్ నెంబర్ 8897281111 ప్రారంభించడం జరిగిం దని, దీని ద్వారా క్రాప్ బుకింగ్ లో ఉన్న డేటాను, అమ్మకం విస్తీర్ణం, వత్తి సాగు అర్హత, తక్ పట్టి వివరా లు, సి.సి.ఐ సెంటర్ నందు వేచి యుందు సమయం, కొనుగోలు వివరాలు రైతులు తమ ఇంటి వద్ద నుండే తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లాలోని తాండూర్ లో–3, వికారాబాద్‌లో – 3, పరిగిలో – 3, కోటిపల్లిలో – 2, ధరూర్‌లో – 1, మర్పల్లిలో–1, కొండంగల్ –1. వికారాబాద్ జిల్లాలో 14 మిల్లులలో సిసి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ పత్తిని కొనుగోలు చేయడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా అక్టోబర్ నెల ఆఖరు వరకు 286.23 మెట్రిక్ టన్నుల పత్తిని 3 సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా 183మంది రైతులఅమ్మకం చేసిన ట్లు తెలిపారు. రైతులుకనీస మద్దతు ధర పొందా లంటే వత్తి తేమ శాతం 5 నుండి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకోవాలని, విడిగా. లూజుగా తీసుకు రావాలని, దీని వలన పత్తి నాణ్యత పెరుగుతుందని, దిగుమతి అయ్యే ఖర్చులు తగ్గడంతో పాటు సమయం ఆదా అయి తొందరగా అమ్మకాలు పూర్తి అవుతాయని అన్నారు. రైతులు అందరూ ఒకేసారి. కాకుండా దశలవారీగా పూర్తిగా ఆరిన పత్తిని అమ్మడానికి వత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తరం జిరాక్స్, ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నెంబరును తప్పక వెంట తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ డిఓ శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి సారంగా పాణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- అందెల శ్రీరాములు యాదవ్
- ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో పాల్గొన్న అందెల

మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 5): ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టి పి యు ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు ,పిఆర్ సి బిల్లులను విడుదల చేయాలని పెన్షన్ బిల్లులు పరిష్కారం కోరుతూ ధర్మాగ్రహ దీక్ష చేపట్టారు కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ఉపాధ్యాయులకు తన మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ...ఉపాధ్యాయులు కోరుతున్న న్యాయమైన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రేవంత్ రెడ్డి సర్కార్ రైతులను, డాక్టర్లను, పోలీసు హోంగార్డులను, నిరుద్యోగులను అందరినీ రోడ్డుపైకి తెచ్చారని చివరికి చదువును బోధించే ఉపాధ్యాయులను కూడా రోడ్డుపైకి తెచ్చారని దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర




అధ్యక్షులు హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు కాశీ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుమ రంజిత, రాష్ట్ర కార్యదర్శి జనార్దన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల జి.పిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.7.75 కోట్లు మంజూరు

- టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డిలతో కలిసి స్థలపరిశీలన చేసిన పి.ఆర్ డిఇఇ, ఏఇలు



అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి స్థల పరిశీలనలో అధికారులు, కాంగ్రెస్ నేతలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): మాడ్గుల మండల కేంద్రంతో పాటు గ్రామపంచాయతి పరిధిలోని పెద్దమాడ్గులలో అంతర్గత మురుగుకాల్వలు, అవసరమైన చోట్ల సిసి రోడ్ల నిర్మాణాలకు 7కోట్ల 75లక్షల రూపాయల నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇటీవల కల్వకుర్తి నియోజకవర్గం కొట్రలో జరిగిన ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కార గ్రహిత, కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ సభలో ప్రకటించినట్లు టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు తెలిపారు. ఈమేరకు మాడ్గుల గ్రామపంచాయతి పరిధిలో చేపట్టే ఆయా నిర్మాణాలకు అవసరమైన స్థలాలను మంగళవారం పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ డిఇఇ శ్రీనివాస్‌రెడ్డి, ఏ.ఇ.ఇ అభిషేక్‌లు పరిశీలించడం జరిగిందని వారు వివరించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి, కొండల్‌రెడ్డిలు మాట్లాడుతూ మాడ్గుల మండలాభివృద్ధికి నిధులు కేటాయించాలని అడిగిన వెంటనే మండల కేంద్రంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ , సిసి రోడ్ల నిర్మాణాలకు 7కోట్ల 75లక్షల రూపాయల నిధులు మంజూరుచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థలపరిశీలన సమయంలో అధికారుల వెంట మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కోదండ వెంకట్‌రెడ్డి, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు జడల అంజయ్య, ముద్దం రాములుగౌడ్, శ్రావణ్‌రెడ్డి, పల్లె జంగయ్యగౌడ్, అన్నెపాక విజయ్, కిరణ్, తదితరులున్నారు.



పెద్ద మాడ్గుల శివారులో స్థల పరిశీలన చేస్తున్న పి.ఆర్ డిఇఇ శ్రీనివాస్ రెడ్డి

## ఆఫీస్ సబ్ ఆర్డినేట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

డిఈఓ ఐ. విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 5):మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయడానికి అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ కుమారి తెలిపారు. ఇందులో మొత్తం 3 ఖాళీలు ఉండగా, పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నవంబర్ 7, 2024లోపు సమర్పించాలని అభ్యర్థులను ఆమె కోరారు.

## ఘట్కేసర్‌లో రేషన్ బియ్యం అక్రమ రవాణా : 12 క్వింటాళ్లు స్వాధీనం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 05):
ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అన్ను బాయ్ రేషన్ షాప్ నుండి 50 కేజీల బరువున్న 24 బ్యాగు లు, సుమారు 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని SOT పోలీసులు పట్టుకున్నారు. రేషన్ షాప్‌ను సీజ్ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్కేసర్ పోలీసులు తెలిపారు.


## బీ.సీ. కమిషన్ పర్యటన వాయిదా

- జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి ఉపేందర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 05)ః ఈ నెల 7 జరిగే బీ.సీ. కమిషన్ పర్యటన వాయిదా పడినట్లు జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి ఉపేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 7న రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం కలెక్టరేట్‌లో జరగవలసిన తెలంగాణ బీసీ కమిషన్ పర్యటన, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ దామాషాను పేర్కొనే విషయంలో పార్టీల నుండి మరియు ప్రజలనుండి సమర్పణలు అభ్యర్థనలు సలహాలు మరియు ఆక్షేపణలను స్వీకరించడానికి ఏర్పాటు చేసిన బహిరంగ విచారణ వాయిదా పడినట్లు తెపపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, బి .సి . సంఘాలు. సంచార జాతులు, ఎస్ సి. ఎస్ టి.మైనార్టీ కుల నాయకులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

## మీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : కీసర తహసీల్దార్ అశోక్ కుమార్



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,05): కీసర మండలంలోని ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న "మీ సేవ" సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కీసర మండల తహసీల్దార్ అశోక్ కుమార్ సూచించారు. పౌరసేవల వేదికగా మీ సేవ కేంద్రాలు ప్రజలకు రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పాస్‌పోర్ట్ దరఖాస్తులు, ఇంటి నిర్మాణ అనుమతులు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఆదాయ ధృవపత్రాలు, పెన్షన్ సేవలు, ఇతర అవసరమైన రికార్డుల నిర్వహణ వంటి అనేక సేవలను అందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తహశీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ, "మీ సేవ కేంద్రాలు ప్రజలకు సులభతర సేవలను అందించి వారి సమయాన్ని ఆదా చేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవచ్చు," అని చెప్పారు.

# ఎయిర్‌పోర్ట్ కాలనీ హనుమాన్ ఆలయ నవగ్రహ విగ్రహాల ధ్వంసం

**-హిందూ దేవాలయాలపై ప్రత్యేక్ష దాడులను తీవ్రంగా ఖండించిన హిందూ సంఘాలు -ప్రభుత్వ వైఫల్యం వల్లే ఇలాంటి దాడులు పునరావృతం అవుతున్నాయి**



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటన శంషాబాద్ మున్సిపల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయం ముందున్న నవగ్రహ విగ్రహాలున్నాయి. అయ్యప్ప భక్తులు సోమవారం రాత్రి పూజలు నిర్వహించి వెళ్లారు. తిరిగి మంగళవారం తెల్లవారుజామున పూజలు చేయడానికి వచ్చి చూడగా నవగ్రహ విగ్రహాలు ధ్వంసం అయ్యి ఉండడంతో చూసి ఆందోళనతో స్థానికులకు సమాచారం తెలియజేశారు. స్థానికులు అక్కడకి వచ్చి పరిశీలించి ఎయిర్పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న నవగ్రహ విగ్రహాలను ఎంతోమంది భక్తులు నిత్యం పూజిస్తుంటారని అలాంటి దేవత విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవాలయాల పై దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి వారిని శిక్షించకపోవడం వల్లే దుండగులు రెచ్చిపోయి హిందూ దేవాలయాలపై ప్రత్యేక్ష దాడులకు ఎగబడుతున్నారన్నారు. ఇకనైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు. హిందూ దేవాలయాలపై ప్రత్యేక్ష దాడులకు దిగుతున్నారు సందర్భంగా నేడు శంషాబాద్ వ్యాప్తంగా అందరు





స్వచ్ఛందంగా బందు నిర్వహించాలని హిందూ సంఘాలు పిలుపునిచ్చారు. నవగ్రహ విగ్రహాలను పునహా ప్రతిష్టించే వరకూ పోరాటం తప్పదని హిందూ సంఘాలు హెచ్చరించాయి.

## ఆలయాలపై దాడికి నిరసనగా తెలంగాణ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం





శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద నవగ్రహాల విగ్రహాలను ధ్వంసం చేసిన నేపథ్యంలో దుండగులను కఠినంగా శిక్షించాలని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ మాట్లాడుతూ... కేవలం హిందూ దేవాలయాలను టార్గెట్ గానీ కొందరు శిక్షణ పొందిన ముస్లిం మూకలు వరుస దాడులకు దిగుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రభుత్వం వైఫల్యం వల్లనే ఇలాంటి వాళ్ళు తెలంగాణ రాష్ట్రంలో రెచ్చిపోతున్నారని మహేందర్ అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరియంతో తెలుపాలని డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించి హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వీల ప్రభుత్వానికి చేతకాకపోతే మేమే ప్రత్యక్షంగా చర్యలకు దిగుతామని తెలంగాణ ప్రభుత్వానికి హెచ్చరించారు. తక్షణమే శంషాబాద్ లో జరిగిన ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## రంగారెడ్డి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షుడుగా కేతరాజు నర్సింహ ఎన్నిక



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (నవంబర్-05) : బిసి హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం మంగళవారం రాజేంద్రనగర్ లోని సీపీఐ పార్టీ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగింది. రంగారెడ్డి జిల్లా %దీ జ% హక్కుల సాధనసమితి అధ్యక్షుడుగా కేతరాజు నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా పల్నాటి యాదయ్య, కోశాధికారిగా పొన్నం శ్రీను, 11 మంది కార్యవర్గ సభ్యులుగా 16 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేతరాజు నర్సింహా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో బీసీల హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. బీసీ సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి తీసుకువచ్చి ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుడుతానన్నారు. బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం అన్నారు. బీసీ సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. బీసీ సామాజిక వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తానన్నారు. తన పై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అందోజ్ రవీంద్ర చారికి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగన్ కు, సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డికి, బీసీ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ్ నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## రామంజపూర్‌లో ప్రపంచ మధుమేహ వ్యాధి వారం




శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : ముచ్చింతల్ జిమ్స్ హోమియోపతి మెడికల్ కాలేజీ %డ% ఆసుపత్రి- ఎన్ ఎస్ ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీం)విభాగం వారి ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం రామానుజాపూర్ గ్రామ పంచాయతీ సహకారంతో ప్రపంచ మధు మేహం వ్యాధి వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిడిగా విచ్చేసిన జిమ్స్ డాక్టర్ ఝాన్సీ మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో ప్రీ-డయాబెటిక్ మరియు డయాబెటిక్ వ్యక్తులకు ఉచితంగా డయాబెటిస్ స్క్రీనింగ్ మరియు మందులు అందించారు. స్టాండర్డ్ స్కోర్లు మరియు గ్లూకోజ్ పరీక్షలు ప్రమాదంలో ఉన్నవారిని గుర్తించడానికి ఉపయోగించబడ్డాయి మరియు రోగి ప్రీడయాబెటిక్ దశలో ఉంటే, దానిని ఎలా నివారించాలో, డైట్ చార్ట్ ప్రకారం మరియు ఇప్పటికే మధుమేహం ఉన్నవారిని గుర్తించడం జరిగింది, అలాగే డైట్ చార్ట్ కూడా ఇవ్వబడింది. ఈ సందర్భంగా జిమ్స్ డాక్టర్స్ బృందం మధుమేహం పట్ల అవగాహనా కల్పిస్తూ..సుమారు 80 మందికి పైగా షుగర్ పరీక్షలు నిర్వహించి ఫ్రీ గా మందులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఫనీష్ , డాక్టర్ ఆకాశం డీప్. దాస్ డాక్టర్ హరిష్మా, జిమ్స్ పి జి డాక్టర్లు, ఇంటర్న్లు, వైద్య బృందం మరియు గ్రామ ఆశవర్కర్లు జిల్లా పరిషత్ పాఠశాల పిల్లలు %డ% టీచర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విగ్రహాల విధ్వంసానికి పాల్పడడం పిరికిపంద చర్య

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొక్క వేణుగోపాల్**



శంషాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 05) : తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల దాడులకు, విధ్వంసానికి దిగుతున్న వైఖరికి నిరసనగా నేడు హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛం దంగా శంషాబాద్ వ్యాప్తంగా బంద్ నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహాల విగ్రహాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్యని దీనిని ఖండిస్తున్నామని బొక్క వేణుగోపాల్ అన్నారు. దేశంలో ఎక్కడ చూసినా నేడు హిందూ ఆలయాల పైన ని ఒక వర్గం వారు ప్రత్యక్షంగా దాడులకు దిగుతున్నారు దీని వెనకాల ఉన్న శక్తులను ప్రభుత్వం కనిపెట్టి తగిన శిక్షలు వేసి దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఒక వర్గాన్ని టార్గెట్ చేసి దాడులు నిర్వహిస్తుండగా ప్రభుత్వం కదలికలు శూన్యమని ఆయన అన్నారు. వెంటనే ఈ దాడులు నిర్వహించిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతల విషయంలో విఫలమయిందని ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో దేవాలయాలపై జరుగుతున్న చర్యలు తన దృష్టికి రావడం లేదా అని అన్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు,స్వాగత సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 05): మండలంలోని పులిమామిడి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘనంగా ఆత్మీయ స్వాగత, వీడ్కోలు సన్మానం నిర్వహించారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో పులిమామిడి పాఠశాలలో 12 సంవత్సరాలు విద్యార్థులకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయురాలు శైలజ మహేశ్వరం మండలం మోహబత్‌నగర్ పాఠశాలకు బదిలీపై వెళ్ళారు. ఆమె సేవలను గుర్తించి 2018లో మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాలబాలికలకు బహుమతులు అందజేశారు. నూతన ఉపాధ్యాయులకు స్వాగత సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనేగౌని సంధ్యాదామోదర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజుగౌడ్, ఏఏపీసీ చైర్మన్ పుష్పలత, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మహేష్, అంగన్వాడీ టీచర్ సౌభాగ్య,నాయకులు మల్లయ్య, తల్లిదండ్రులు భాస్కర్, శ్రీశైలం, మహేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరా పెన్షన్లు వెంటనే పెంచాలి : విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 5): కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆసరా పింఛన్లు పెంచాలని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మాల్ లో ఆసరా పింఛన్ దారుల ఆవేదన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాళ్ల జంగయ్య మాట్లాడుతూ... పింఛన్లు పెంచకపోతే నవంబర్ 26న చలో హైదరాబాద్ నిర్వహించి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడముందుకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మాట తప్పుతుందని, భర్త చనిపోయిన వారికి కొత్త పింఛన్లు సాంక్షన్లు చేయలేకపోతుందని, వికలాంగులకు సైతం మాయమాటలు చెప్పిన ప్రభుత్వం ఇకనైనా వైఖరి మార్చుకొని, వెంటనే పింఛన్లు పెంచి, కొత్త పింఛన్లను సాంక్షన్ చేయాలన్నారు. లేకుంటే నవంబర్ 26న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పెన్షన్ దారులందరూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పి ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి, గుద్దేటి సైదులు, జిల్లా అధ్యక్షులు కరెంటు శ్రీనివాస్, మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యాచారం జంగయ్య, గువ్వల యాదయ్య, మద్దెల బాలరాజు, ఉపాధ్యక్షులు మొహమ్మద్ సలీం, కొమ్ము రాములు, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల సంజీవ, మాల్ మాజీ సర్పంచు లు సుభాని, బెల్లీ జంగయ్య, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బోడ ముత్యాలు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మంద లింగం, వీహెచ్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోచయ్య కళాకారులు కుమార్, ఝాన్సీ పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలి



### ఆర్డీవోకు వినతి పత్రం అందించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 05): నిబందనలు పాటించకుండా విద్యార్థులను ఇబ్బందిపాలు చేస్తున్న వార్డెన్లపై కఠినంగా వ్యవరించాలని, అదేవిధంగా సంక్షేమ హాస్టల్‌లో వసతులను కల్పించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టళ్లలో వార్డెన్‌లు స్థానికంగా ఉండడం లేదని వారు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వార్డెన్‌లు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతిగృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందడం లేదని వారు పేర్కొన్నారు. హాస్టళ్లకు వచ్చే కూరగాయలు, వంట సామాగ్రిలో నాణ్యతాలోపం స్పష్టంగా కనిపిస్తుందని, వార్డెన్‌లపై పర్యవేక్షణ అవసరమన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు ప్రభుత్వం వెంటనే సొంత భవనాలను నిర్మించి ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం చలికాలం కావడంతో విద్యార్థులకు వెంటనే దుప్పట్ల పంపిణీ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ అధ్యక్షుడు నరేష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 05): రక్తాన్ని దానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడినట్లేనని, ప్రతి ఒక్కరు బాధ్యతగా రక్తాన్ని దానం చేసి దాతృత్వాన్ని చాటుకోవాలని సీనియర్ జర్నలిస్టు ఖాజాపాష పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని బీఏఎం డిగ్రీ కళాశాలలో విద్యావేత్త, అవోపా పట్టణ అధ్యక్షులు ఎలుకుర్తి నాగరాజు జన్మదినం సందర్భంగా విద్యార్థులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జర్నలిస్టు ఖాజాపాష రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి వ్యక్తి జీవితంలో చదువు అనేది ప్రధాన పాత్ర పోషిస్తుందని, నేటి సమాజంలో చదువు లేకుంటే అంతా శూన్యమేనని అన్నారు. విద్యావేత నాగరాజు ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కొని సమాజ సేవతో పాటు విద్యార్థులకు బోధన చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు పరీక్షల ఫీజులతో పాటు వారికి కావాల్సిన సౌకర్యాలను అందిస్తూ విద్యావేత్త నాగరాజు చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. ఆయన అడుగు జాడల్లో విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఎన్నో గొప్ప విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, రాజాసింగ్, శ్రీనివాస్, నవీన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్కల్‌పహాడ్ సమీపంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం




కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 05): కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ భారత్ పెట్రోల్ పంపు సమీపంలో హైద్రాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి ప్రక్కన చిన్న కాలువలో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించినట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. మృతురాలి వయసు సుమారు 35 – 45 యేండ్ల మధ్య ఉండవచ్చని ఆమె శరీరంపై ఆరంజ్ కలర్ బ్లౌజ్ (నెమలి బొమ్మ), గ్రీన్ కలర్ చీర (నెమలి బొమ్మ), ముఖం చుట్టు గ్రీన్ కలర్ టవల్, బ్లూ రెడ్ లైట్ గ్రీన్ కలర్ కలిగిన దుప్పటి ఉన్నట్లు సి.ఐ వివరించారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించిన అనంతరం సి.ఐ మాట్లాడుతూ మృతురాలి ముఖం అంతగా గుర్తు పట్టలేనట్లుగా కనబడుతున్నట్లు, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు మహిళ శవాన్ని రెండు రోజుల క్రితం ఇక్కడ పడవేసి ఉండవచ్చని తెలిపారు. కర్కల్‌పహాడ్ గ్రామ కార్యదర్శి మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మృతిచెందిన గుర్తుతెలియని మహిళ ఆచూకి తెలిసినవారు కడ్తాల్ సి.ఐ 8333993536కు గాని ఎస్.ఐ 8712568298 నంబర్‌కు గాని లేదా కడ్తాల్ పోలీస్‌స్టేషన్ 9493628100 నంబర్‌కు గాని సమాచారం అందించాలని సి.ఐ శివప్రసాద్ కోరారు.

## మారుతి నగర్ కాలనీలో భూమి కబ్జాను అడ్డుకోండి...

### ★బిజెపి బిజెవైఎం అధ్యక్షుడు ఆర్.రామకృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 05):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మారుతీ నగర్ కాలనీకి సంబంధించి ఓపెన్ ల్యాండ్ కబ్జాకు గురి కావడం జరిగిందని కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి కమిషనర్ సరస్వతి కి వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ఉన్న కమిషనర్ కీ టిపిఓ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఓపెన్ ల్యాండ్ లో భారీ ఎత్తున భవన నిర్మాణాలు నిర్మిస్తున్నారని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టి ఇట్టి నిర్మాణాలపై పూర్తిగా విచారించి తగు చర్యలు తీసుకోవాలని నూతన కమిషనర్ సరస్వతికి విజ్ఞప్తి చేశారు. మారుతి నగర్ కాలనీకీ సంబంధించిన స్థలం కాబట్టి స్థలాన్ని కాలనీ ప్రయోజనాలకు ఉపయోగపడేలా చూడాలని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో ఎగిరిశెట్టి సైదులు, మల్లెల మహేందర్, బీజేవైఎం కార్యకర్తలు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

## డివిజనల్ కార్యాలయాల ఏర్పాటుకు సి.ఎంకు ఎమ్మెల్యే లేఖ

### ★ వివరాలు వెల్లడించిన కెఎన్‌ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): ఐదు మండలాల ప్రధాన కూడలి, రాష్ట్ర రాజధానికి చేరువలో ఉన్న ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజనల్ కార్యాలయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కెఎన్‌ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని ఇటీవల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నవించడంతో స్పందించిన ఆయన వెంటనే ఆమనగల్లులో రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, ఏసిపి, ఆర్టీఓ కార్యాలయాలను ఏర్పాటుకు అనుమతులు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు బాబా తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లు మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుతో పాటు చిరువ్యాపారులు, నిరుద్యోగుల ప్రయోజనార్థం మండలపరిషత్ కార్యాలయ ఆవరణ చుట్టూరా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు జారీ చేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరినట్లు బాబా వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాసిన లేఖను మంగళవారం ముఖ్యమంత్రి పేషిలో అందచేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 05):నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఎల్ వి సత్యనారాయణ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి జల్ పల్లి 11 కెవి ఫీడర్ మరమ్మత్తుల కారణంతో, 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు లైన్ల దగ్గర చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందన్నారు. పటేల్ కాలనీ, న్యూ వేకర్స్ కాలనీ, సాదాత్ నగర్,అద్నాన్ కాలనీ, మరాఠా భవన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ ఎల్ వి సత్యనారాయణ తెలిపారు. కాబట్టి ప్రజలు సహకరించాలని, విద్యుత్ కి సంబంధించి సమస్యలు ఉంటే 9490153575 నెంబర్ కి కాల్ చేయాలని కోరారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అవగాహన సదస్సు




బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 05): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహింప తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ మేయర్ ఎం.దుర్గా ధీప్ లాల్ చౌహాన్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ...విధివిధానాలు అలాగే సర్వే యొక్క ఫారం పై అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేటర్లు చాలా జాగ్రత్తగా ఇచ్చిన సూచనలు పాటిస్తూ ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా సక్రమంగా సజావుగా నిబద్ధతకు దిగ్విజయం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అధికారులు డి ఈఈ వెంకన్న,ఏ ఈ ఈ శ్రీనివాసులు, మేనేజర్ చంద్రప్రకాశ్ రెడ్డి, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, మెస్మా ఇన్చార్జి లక్ష్మయ్య, నరసింహ, బిల్ కలెక్టర్లు ఇన్స్టక్టర్ జీల్లెలగూడ ప్రధానోపాధ్యాయుడు హనుమంత్ రెడ్డి, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ లీడర్ అవార్డ్ కు పసునూరి బిక్షపతి చారి ఎన్నిక




బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 05): విశ్వకర్మ లీడర్ అవార్డ్ కి మీర్పేట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఎన్నికయ్యారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ విశ్వనాధుల పుష్పగిరి చీఫ్ ఫౌండర్ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ రాజకీయ నాయకులకు నవంబర్ 13న సాయంత్రం డాక్టర్ అంబేద్కర్ భవనం ఏ పీ అండ్ టీ ఎస్ భవన న్యూఢిల్లీలో విశ్వకర్మ లీడర్ అవార్డుకు మీర్పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఎన్నికయ్యారు. అదేవిధంగా రాచులూరు మాజీ సర్పంచ్ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ పులిగిల్ల శ్రీనివాస్ చారి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఢిల్లీలో జరిగే ఈ ప్రోగ్రామ్ కి ఆహ్వానించడం గర్వకారణంగా ఉందని పసునూరి బిక్షపతి చారి అన్నారు.

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన కెఎల్ఆర్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (నవంబరు5): భావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి మంగళవారం బేగంపేట్ విమానాశ్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఘన స్వాగతం పలికారు.తుక్కుగూడ కెఎల్‌ఆర్ క్యాంపు కార్యాయలం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులను బయలుదేరి స్వాగతం పలికారు. స్వాగత కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు బంగారెడ్డి, అల్లేకుమార్, కృష్ణ నాయక్ ,రాజు నాయక్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మూలి బుచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన శేఖర్ రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 5): పత్తి తీయడానికి వేరే గ్రామానికి వెళ్లి, తిరిగి ఆటోలో నంది వనపర్తికి వస్తుండగా మార్గ మధ్యలో యాచారం డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద, ఆటోను కారు ఢీకొనడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మూలి బుచ్చమ్మ మరణించింది. మంగళవారం స్థానికులతో విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి బుచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూలికి వెళ్లి వస్తుండగా మరణించడం బాధాకరమన్నారు, కుటుంబ సభ్యులకు బుచ్చమ్మ లేని లోటు ఎవరు తీర్చలేమని అన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంతో ఉండాలని, బాధపడొద్దని సూచించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్థిక సహాయకంగా రూ.10,000 కుటుంబ సభ్యులకు అందించారు. ఎల్లప్పుడూ బిఎన్నార్ ట్రస్ట్ అండగా ఉంటుందని అన్నారు.